క్లుప్తంగా

రాజీయే రాజమార్గం



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ మన్మథ్‌విజయ్

సి.బెళగల్: రాజీయే రాజ మార్గమని ఎస్‌ఐ మన్మథ్‌విజయ్ అన్నారు. వివిధ కేసుల ఫిర్యాదు దారులు, బాధితులతో సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో సమావేశమయ్యారు. లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా ప్రతినిధులతో ప్రమాణం చేయిస్తున్న ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు

ఓర్వకల్లు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తిప్పన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కర్నూలు నుంచి ఓర్వకల్లు మండలంలోకి ప్రవేశించింది. ఈ నెల 27 నుంచి డిశంబర్ 7వ తేదీ వరకు జరిగే ఈ బస్సు యాత్ర మొదటి రోజు నన్నూరు మీదుగా లొద్దిపల్లెకు చేరుకుంది. ప్రతి రోజు 2 గ్రామాల చొప్పున యాత్ర బృందం పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచు బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఫాతిమాబీ బస్సు యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సచివాలయంలో ఈఓఆర్‌డీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు శాఖల అధికారులు కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్, ఎంఈఓ ఓంకార్‌యాదవ్, పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న శాంతిరాం ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థి నితీష్‌కుమార్ సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టి తెలిపారు. సోమవారం ఆయన ఆ విద్యార్థిని అభినందించారు. త్వరలో చెన్నైలో జరిగే సౌత్‌జోన్ క్రీడల్లో రాణించాలన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



కోడుమూరులో స్పందన నిర్వహిస్తున్న అధికారులు

కోడుమూరు రూరల్: స్పందన లో భాగంగా ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ జయన్న తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలపై రైతుల నుంచి వచ్చే అర్జీలను పరిశీలించి వాటికి సంబంధించిన పేపర్లను తెప్పించుకుని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వీఆర్వోలను తహసీల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ క్రిష్టారెడ్డి, ఏపీఎం పుష్పావతి తదితరులున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ రాముడు సూచించారు. పెంచికలపాడులో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంఈఓ సునీలమ్మ, ఈఓఆర్‌డీ మధులత, ఏపీఎం సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సన పాల్గొన్నారు.

ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణ తరగతుల పరిశీలన

కల్లూరు: మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో డబ్ల్యూసీయూఎస్ఎస్ ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహాయంతో హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్‌పై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ తరగతులకు సోమవారం నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. 15 రోజుల పాటు శిక్షణ పొందిన పాదుపు మహిళలు తయారు చేసిన వర్కులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శిక్షణ పొందిన 30 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్‌లో ఉత్పత్తిదారులు బ్యాంక్‌లు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డబ్ల్యూసీయూఎస్ఎస్ సీఈఓ వెంకటేశ్, సభ్యులు పాల్గొన్నారు.



భోగేశ్వరం ఆలయంలోని ప్రధానకోనేరులో స్నానం ఆచరిస్తున్న భక్తులు



ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు



తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



భోగేశ్వరుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

శివోహం

- భక్తులతో కిటకిటలాడిన శైవాలయాలు
- భోగేశ్వరంలో ఉదయం నుంచి రాత్రి వరకు కార్తీక పూజలు
- వైభవంగా స్వామి కల్యాణోత్సవం

గడివేముల: శైవాలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. కార్తీక రెండో సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మండల పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ దుర్గాభోగేశ్వరాలయంలో కార్తీక పూజలు వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ పరిధిలోని పంచకోనేర్లలో స్నానం ఆచరించి దీపాలను వెలిగించారు. అభిషేక ప్రియుడైన ఈశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ చైర్మన్ ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. కార్తీకమాసం, ఆలయ విశిష్టత గురించి ఆలయప్రధాన అర్చకులు శ్యాంసుందరశర్మ వారికి వివరించారు. భోగేశ్వరున్ని దర్శించుకున్న భక్తులకు కాశీరెడ్డినాయన ఆశ్రమం, ఆర్యవైశ్య సత్రాల్లో భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం గడిగరేవుల గ్రామంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం దుర్గాభోగేశ్వర స్వామి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తలు పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సామూహిక ఒడిబియ్యంకు విశేష స్పందన

పాణ్యం: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కొత్తూరు శ్రీ వల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కె.పుల్లయ్య, కె. నారాయణస్వామి, కె.సురేష్‌స్వామి మాట్లాడుతూ సంతానం లేని వారికి ఒడిబియ్యం పోస్తున్నామన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో మహిళలు తరలివస్తున్నట్లు తెలిపారు.అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు అర్చకులు విశిష్ట పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు కిట్టయ్య, శరభయ్య,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని ఆలయాల్లో సోమవారం కార్తీక దీప కాంతులు వెదజల్లాయి. తెల్లవారుజామున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి శివాలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలుగించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని ఈశ్వరాలయం, కోటవీధి రాజరాజేశ్వరి దేవి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఓంకారం, స్వస్తిక్, శివ లింగం ఆకారాలలో దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. క్రిష్ణదొడ్డి కోనవేంకటేశ్వర స్వామి, పోలకల్ చెన్న సోమేశ్వరస్వామి, బురాన్‌దొడ్డి, కంబదహాల్, కొత్తకోట, ముడుమాల, గుండ్రేవుల, సంగాల, కొండాపురం తదితర గ్రామాలలోని ఆలయాలలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు.

కొత్తూరులో ఆర్‌జేసీ పూజలు

కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామిని దేవదాయశాఖ ఆర్‌జేసీ సత్యనారాయణమూర్తి సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ అభివృద్ధి, జరుగుతున్న పనులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఈఓ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండలంలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గరామేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు కళ్లె లక్ష్మీనారాయణశర్మ స్వాముల వారికి ప్రత్యేక పూజలు చేసి, పూలమాలలతో ఆకర్షణీయంగా అలంకరించారు. స్థానిక పుష్కరణిలో మహిళలు స్నానాలు ఆచరించి శివపార్వతులను దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం దీపాలను వెలిగించి, స్థానిక పుష్కరిణిలో వదిలారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ డీఆర్‌కేవీ ప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు పూజలు చేస్తున్న అర్చకులు



కాల్వబుగ్గలో.. కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



సి.బెళగల్ రాజరాజేశ్వరిదేవి ఆలయంలో శివలింగం ఆకారంలో దీపాలు



కొత్తూరులో స్వామిని దర్శించుకుంటున్న ఆర్‌జేసీ



కొత్తూరులో సామూహిక ఒడిబియ్యంకు హాజరైన మహిళలు

లక్ష్మీపురంలో ప్రబలిన అతిసారం!

- సకాలంలో స్పందించిన వైద్య సిబ్బంది
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని
- మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

కల్లూరు: కల్లూరు పరిధిలోని 28వ వార్డు లక్ష్మీపురంలో అతిసారం ప్రబలింది. కలుషిత తాగునీటితో రెండు రోజులుగా పలువురు వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడుతున్నారు. లక్ష్మీపురంలోని బీసీ కాలనీలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అధికారులు స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆది, సోమవారాల్లో మొత్తం 76 మంది అతిసారానికి గురయ్యారు.వీరిలో 24 మందిని మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. మిగతా వారిని గ్రామంలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలియగానే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామగిడ్డయ్య, నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ లక్ష్మీపురంలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది 24 గంటలు గ్రామంలో అందుబాటులో ఉండి అవసరమైన వారికి చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ హెల్త్ అధికారి డాక్టర్ ఉమాదేవి, డీఎస్ఓ డాక్టర్ నాగప్రసాద్, డీపీఓ విజయరాజు, జిల్లా ఎపిడమాలజిస్ట్ రమేష్, స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

అతిసారం ప్రబలిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని వెంటనే లక్ష్మీపురంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. తర్వాత కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతన్న బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. అతిసారం ప్రబలడానికి కారణమైన హంద్రీ నదిలోని నీటిని ల్యాబ్‌కు తీసుకెళ్లి పరీక్షించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. త్వరలోనే లక్ష్మీపురంలో మినరల్ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.

సత్తాచాటిన ఆర్‌యూ, శ్రీకృష్ణ కాలేజీ జట్లు



వాలీబాల్‌లో విజేతగా నిలిచిన రాయలసీమ యూనివర్సిటీ జట్టు



చదరంగంలో విజేతగా నిలిచి ట్రోఫీని అందుకుంటున్న సాయిక్రిష్ణ డిగ్రీ కళాశాల జట్టు

కర్నూలు (టౌన్) : రాయలసీమ యూనివర్సిటీ అంతర్ కళాశాలల స్థాయి క్రీడా పోటీలు హోరాహోరీగా సాగాయి. నగరంలోని స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్, చదరంగ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఆయా పోటీల్లో రాయలసీమ యూనివర్సిటీ జట్టు (వాలీబాల్), శ్రీక్రిష్ణా డిగ్రీ కళాశాల జట్టు (చదరంగం)లో విజేతలుగా నిలిచారు. వాలీబాల్ క్రీడాంశంలో పత్తికొండ డిగ్రీ కళాశాల జట్టు (ద్వితీయ స్థానం) నంద్యాల ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాల (తృతీయ స్థానం), సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల జట్టు (నాలుగవ స్థానం), చదరంగం పోటీల్లో సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల (ద్వితీయ స్థానం), ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాల (తృతీయ స్థానం), రాయలసీమ యూనివర్సిటీ జట్టు (నాలుగో స్థానం)లో నిలిచాయి. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, ప్రంశసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, నిర్వహణ కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, ఆర్‌యూ క్రీడల సమన్వయ కర్త డాక్టర్ శివకిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలను పరిష్కరించండి

సి.బెళగల్: స్పందన సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ శేషఫణి అధికారులకు సూచించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మండల అధికారులతో కలిసి స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పొలాల గట్లు, భూ సమస్యలు, ఇళ్ల పట్టాలు, పింఛన్ పునరుద్ధరణ తదితరాలపై అర్జీలు రావడంతో సంబంధిత అధికారులకు రెఫర్ చేసి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్, ఏఈఓ సిద్దూ పాల్గొన్నారు.



అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ శేషఫణి

కొత్తపేట రైతుబజారు ఎస్టేటు ఆఫీసర్‌పై మరోసారి ఫిర్యాదు

కర్నూలు(అగ్రికల్చర్): నగరంలోని కొత్తపేట రైతుబజారు ఎస్టేటు ఆఫీసర్‌పై కూరగాయలు, ఆకుకూరలు, అల్లం, ఆలుగడ్డల వ్యాపారులు మరోసారి జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్టేటు ఆఫీసర్ ఆగడాలను భరించలేమని, ఇక్కడి నుంచి బదిలీ చేయాలని కోరారు. ఇప్పటికే ఎస్టేటు ఆఫీసర్‌పై మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణ మూర్తి ఏర్పాటు చేసిన టీమ్ విచారణ చేస్తుండగా మళ్లీ ఫిర్యాదు రావడం గమనార్హం. ఫిర్యాదును కలెక్టరేట్ అధికారులు మార్కెటింగ్ శాఖ ఏడీకి పంపారు. కాగా ఆయన ఈ విషయాన్ని రైతుబజార్ల సీఈవో దృష్టికి తీసుకపోతున్నట్లు తెలిపారు. కొత్తపేట రైతుబజారు నుంచి మరోచోటుకు బదిలీ చేయాలని చిరువ్యాపారులు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ రోజు

చనుగొండ్లలో ఎమ్మెల్యే పర్యటన

గూడూరు రూరల్/సి.బెళగల్: చనుగొండ్ల, ఇనగండ్లలో మంగళవారం ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ పర్యటించనున్నట్లు గూడూరు మండల కో–ఆప్షన్ సభ్యుడు దౌలా, జేసీఎస్ సి.బెళగల్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి సోమవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పర్యటించి 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు.

కొండాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం..

సి.బెళగల్ మండలంలోని కొండాపురంలో మంగళవారం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోనున్నారన్నారు.


అనుగొండలో..

కోడుమూరు రూరల్: మండలంలోని అనుగొండ గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ హాజరై ఏపీకి జగనే ఎందుకు కావాలో వివరించనున్నారన్నారు.

ఎర్రదొడ్డిలో స్పందన..

మండలంలోని ఎర్రదొడ్డి గ్రామంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జయన్న తెలిపారు. ప్రజలు హాజరై సమస్యల పరిష్కారానికి వినతులు అందజేయాలన్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యత



అంగన్‌వాడీ పిల్లలను పరిశీలిస్తున్న హేమలత

ఓర్వకల్లు: తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారి హేమలత అన్నారు. సోమవారం నన్నూరులో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్థానికంగా ఉన్న 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీ పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరాతీశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించి, ప్రతి 6 నెలలకు ఒకసారి విటమిన్–ఎ ద్రావణం, పది నెలల వయస్సు నుంచి ఐదు ఏళ్ల పిల్లలకు 9 డోస్‌లు తప్పక ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సౌందర్యరాణి, సచివాలయ ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరి, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రాజెక్టనిస్టు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న విద్యుత్ కష్టాలు

- 98.65 కోట్లతో కొర్రపోలూరు సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు
- వ్యవసాయ రంగానికి ప్రత్యేక ఫీడర్లు
- నేడు వర్చువల్‌గా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీఎం

గడివేముల: విద్యుత్ లో ఓల్టేజీ సమస్యను తీర్చడంతో పాటు రైతన్నలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గడివేముల మండల పరిధిలో కొర్రపోలూరులో రూ.98.65 కోట్లతో 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు కాబోతున్న ఈ విద్యుత్ ఉపకేంద్రం ద్వారా నిర్మాణంతో ఇన్నాళ్లు విద్యుత్ పంపిణీలో ఎదురవుతున్న లోడు కష్టాలకు శాశ్వతంగా అడ్డుకట్టపడనుంది.

నాలుగు మండలాలకు ప్రయోజనం

కొర్రపోలూరు 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం కోసం ట్రాన్స్‌కో రూ.98.65 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే సబ్‌స్టేషన్‌కు అవసరమైన భూమిని గుర్తించడం జరిగింది. గడివేములతో పాటు వెలుగోడు,మిడుతూరు,బండిఆత్మకూరు మండలాల్లోని సబ్‌స్టేషన్లకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే దాదాపు 2 లక్షల మంది వినియోగదారులకు మేలు జరుగనుంది. వ్యవసాయరంగానికి పగటిపూటే 9 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా కానుంది. అలాగే గృహ అవసరాలకు లో వోల్టేజీ సమస్య తీరుతుంది.

ఆర్థికాభివృద్ధి సాధించాలి



కేంద్ర పథకాల ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న డీపీఓ మంజువాణి

పాణ్యం: వివిధ వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని నంద్యాల డీపీఓ మంజువాణి అన్నారు. సోమవారం పాణ్యం, తమ్మరాజుపల్లె గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి చింతామని, ఎంపీపీ ఉసేన్‌బీ, సర్పంచ్ మేకల పల్లవి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీఓ దస్తగిరి, ఏపీఎం ప్రసాద్, ఈఓ బాలాంజి నేయులు పాల్గొన్నారు.

డిసెంబర్ 3న రజక గర్జన

కర్నూలు(సెంట్రల్) : డిసెంబర్ 3వ తేదీన తాడేపల్లి గూడెంలో జరిగే రజక గర్జనకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సి.గురుశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం రజక గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ కల్లూరులోని చాకిరేవులో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో రజకులు కుల వివక్షతను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో సి.శేషాద్రి, నాగరాజు, అంజి, ఈరన్న, జమ్మన్న, పెద్ద జమ్మన్న, బాబు, మధు, పుల్లయ్య, రాముడు, శ్రీరాములు పాల్గొన్నారు.

డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

కల్లూరు: తాగునీరు కలుషితం కాకుండా లక్ష్మీ పురంలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సీపీ ఎం మండల కార్యదర్శి మధు అన్నారు. సోమ వారం ఎంపీపీ పాఠశాలలో అతిసార బాధితులను ఆ పార్టీ నాయకులు పరామర్శించి మా ట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎ.ఆంజేయులు, రమణ గౌడ్, బి.ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.